మారుమూలకు పల్లె వెలుగు: మంత్రి జూపల్లి

కొల్లాపూర్‌లో నూతన బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్, మార్చి 28: నియోజకవర్గం లోని కొన్ని గ్రామాల నుంచి కొల్లాపూర్ పట్టణానికి బస్సుసౌకర్యం సమయనుకులంగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. కొల్లాపూర్ డిపోకు 10 కొత్త బస్సులను తీసుకురావడం జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ ఆవరణంలో బస్సులను, అనంతరం ముక్కిడిగుండం పెద్దవాగుపై వంతెనను ప్రారంభించారు. అలాగే ఖాదర్ బాషా దర్గా వద్ద ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మంత్రితోపాటు ఆర్డీవో బన్సీలాల్, డిపో మేనేజర్ ఉమా శంకర్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

సీపీఎం నాయకుల అరెస్టు

కొల్లాపూర్, మార్చి 28: ముక్కిడి గుండం పెద్దవాగుపై వంతెన ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి జూపల్లి కలిసి జీల్దార్ తిప్ప చెరువుకు సాగునీరు ఇవ్వాలని వినతి పత్రాన్ని ఇచ్చేందుకు వెళ్లిన సీపీఎం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. వంతెన ప్రారంభోత్సవానికి మంత్రి వస్తున్న విషయం తెలుసుకున్న సీపీఎం గ్రామ కార్యదర్శి అశోక్, ముక్కిడిగుండం మాజీ వార్డు సభ్యుడు క్రాంతికుమార్ మరికొందరు రైతులతో కలిసి కలిసేందుకు యత్నించగా.. రాత్రి 7 గంటలకు వారిని పోలీసులు నిర్బందించారు. శాంతియుతంగా వినతి పత్రాన్ని ఇచ్చేందుకొస్తే అరెస్టు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు.

మాస్‌కాపీయింగ్ పాల్పడితే చర్యలు

- డీఈవో రమేశ్‌కుమార్

చారకొండలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీచేస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

చారకొండ, మార్చి 28: పది పరీక్షలు ఏలాంటి మాస్‌కాపీయింగ్ తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో రమేశ్‌కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'పది' పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు, పరీక్ష నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21నుంచి ప్రారంభమైన పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లాలో 60 పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం జరిగిన ఫిజికల్ సైన్స్‌లో 10,584మందికి గాను 10,556 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 28మంది విద్యార్థులు గైహాజరైనట్లు చెప్పారు. అనంతరం మండలంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజ నం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నర్సింహులు, ఎంఈవో ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఈవో

వంగూరు, మార్చి 28: పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా చూడాలని డీఈవో రమేశ్‌కుమార్ ఛీఫ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదోతరగతి పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 10,584మందికిగాను 10,556 మంది విద్యార్థులు హాజరు కాగా 28మంది గైర్హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో మురళీమోహనాచారి, సూపరింటెండెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఎంకు పోస్టుకార్డులు

డబ్బాలో పోస్టుకార్డులు వేస్తున్న మాజీ సర్పంచ్‌లు

కల్వకుర్తి, మార్చి 28: తాము చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లు లు చెల్లించాలని కోరుతూ.. శుక్రవారం మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు, జిల్లెళ్ల మాజీ సర్పంచ్ జంగయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు పంపారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు చెందిన లక్షలాది రూపాయలు బకాయి ఉన్నాయని, బకాయిలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పోస్టుకార్డులో మాజీ సర్పంచ్‌లు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అంజియాదవ్, యాదగిరి, శేఖర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండంలో..

వెల్దండ, మార్చి 28: సీఎం రేవంత్‌రెడ్డికి సర్పం చ్‌లంటే కనీస గౌరవం లేదని మండలంలోని బొల్లంపల్లి సర్పంచ్ అపర్ణతిర్మల్‌రావు అన్నారు. ఆయన పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులు చెల్లించాలని సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమంలో పాల్గొని సీఎంకు పోస్టుకార్డు ద్వారా నిరసన తెలిపారు.

అంధత్వాన్ని నివారించాలి: డీఎంహెచ్‌వో

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 28 : కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో హైదరాబాద్ పుష్పగిరి కంటి దవాఖాన వారి సహకారంతో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నవజాత శిశువుల్లో కలిగే అంధత్వముపై చిన్నపిల్లల వైద్యులకు, వైద్యాధికారులకు స్టాఫ్‌నర్సులకు, నేత్రాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవజాత శిశు వుల్లో కలిగిన దృష్టి లోపాలను వెంటనే గుర్తించి తగిన చికిత్స చేయాలన్నారు. పిల్లల్లో రెటినోపతి సమస్యను వెంటనే గుర్తించి తగిన చికిత్స చేయడంతో అంధత్వాన్ని నివారిం చవచ్చుని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి రవికుమార్, వైద్యులు రవికుమార్, ఉమాదేవి, ప్రశాంత్, పాండురంగ, వెంకటస్వామి, వెంకటేశ్, బాలాజీ, ఎంపీహెచ్‌ఈవో విజయ్‌కుమార్, స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

ఉప్పునుంతలలో గాయపడిన పార్టీ నాయకుడిని పరామర్శిస్తున్న గువ్వల

అచ్చంపేటరూరల్, మార్చి 28 : మండలంలోని ప్రతాపరుద్రుడి కోటతండా చెందిన మూడవత్ బాలు నాయక్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ పరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామ న్నారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు వంశీనా యక్, మాజీ సర్పంచ్ లాలునాయక్ ఉన్నారు.

బల్మూర్‌లో..

బల్మూరు, మార్చి28: మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్నివిధాల అండగా ఉంటానని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల అన్నారు.మండలంలోని అనంతవరంలో ఆరురోజుల కిందట గుండెపోటుతో మృతి చెందిన మల్లేకేడి నాగర్జున కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా రా మాజీపల్లిలో ఇటీవల మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతోపాటు నాయకులు నాగయ్య, శివశంకర్, తిరుపతయ్య, స్వామి, రాములు, మ ల్లేశ్, మాజీ జెడ్పీటీసీ రాంబాబు, శంకర్ మాదిగ, మాజీ సర్పంచ్ సహదేవు, కృష్ణయ్య, మనోహర్ ఉన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, మార్చి 28: మండలంలోని లత్తీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నా యకుడు మాజీ ఉప సర్పంచ్ రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు గాయాలయ్యా యి. ఈ విషయం తెలియడంతో ఆయన శుక్రవారం లత్తీపూర్ గ్రామానికి చేరుకుని పార్టీ నాయకుడిని పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్‌రా వు, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు బాలునాయక్, లత్తీపూర్ మాజీ సర్పంచ్ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన

కొల్లాపూర్, మార్చి 28 : మండలంలోని ఎన్మన్‌బెట్ల గ్రామ శివారులోని వరి పంటలను మండల వ్యవసాయాధికారి చిన్నహుస్సేన్ శుక్రవారం పరిశీలించారు. వాతావరణంలో మార్పుల మూలంగా వరి పంటల్లో తెగులు సోకుతోందని రైతులు అప్రమత్తంగా ఉండి తగ్గిన చర్యలు తీసుకొని పంటలను కాపాడుకోవాలన్నారు. ఏవో వెంట రైతులు తదితరులు ఉన్నారు.

ఐఐటీ ఫౌండేషన్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ

అచ్చంపేటటౌన్, మార్చి 28: ఐఐటీ ఫౌండేషన్ ఆన్‌లైన్ పరీక్షలో ఎంఎస్ఎన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించారు. శుక్రవారం ఎంఎస్ఎన్ స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల చైర్మన్ సీఎం రెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి మాట్లాడారు.. ఐఐటీ ఫౌండేషన్ ఆన్‌లైన్ పరీక్షలో గోల్డ్ మెడల్‌ను శ్రీజ, సంజయ్, చరణ్, హరిప్రియ, సిల్వర్ మెడల్‌ను కృష్ణవేణి, సోఫియానా, శివ, సాత్విక్ కుమార్ దక్కించుకున్నారని, వారిని శాలువా కప్పి ప్రశంసా పత్రాలతో సన్మానించారు. కరస్పాండెంట్ మన్సూర్, ప్రిన్సిపాల్ వెంకటయ్య, సాయిరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాసీల్దార్‌కు వినతి..

వినతి అందిస్తున్న కాశన్న

వంగూరు, మార్చి : ఎస్ఎల్‌బీసీ సోరంగం ప్రమాదంలో మృతి చెందిన ఎనిమిది మందికి రూ.కో టి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు ఉద్యోగం, ఇళ్లు, వెల్దండ మం డలం గుండాలలో మృతి చెందిన జేపీనగర్ గురుకుల పా ఠశాల విద్యార్థికి రూ.కోటి పరిహారం ప్రకటించాలని కోరుతూ.. శుక్రవారం స్వేరోస్ స భ్యులు కాశన్న స్థానిక తాసీల్దార్ మురళి మోహన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

కల్వకుర్తి, మార్చి 28: పట్టణంలో శుక్రవారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రం జాన్ పండుగను పురస్కరించుకుని బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మిత్ర ఫౌం డేషన్ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షుడు రసూల్‌ఖాన్, ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Yellikanti Ashok Kumar S/o Venkataiah, aged 28 years, Occ: Student, R/o H.No.10-99, Indranagar, Achampet town and Mandal, Nagar kurnool Dist., **Applicant/ Borrower / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house plot No.40 (166.66 Sq.yards) Plot No.41 (166.66 Sq.yards) 44 (133.33 Sq.yards) 45 (133.33 Sq.yards) total extent 599.98 Sq.yards, in Sy.No.319/E1, 319/E2, 319/E3, 319/E4, situated within the limits of Achampet Village & Mandal, Nagarkurnool Dist., **Boundedby: East:** 30 Ft. Road, **West:** 30 Ft. Road, **North:** Plot No. 43 & 42, **South:** Plot No.46 & 39
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Vallapu Lavanya W/o Markondaiah, aged 38 years, Occ:House hold, R/o Plot No.45, Christian Colony road, Road No.5, Saroornagar, Hasthinapuram, Karmanghat, Shaishalinagar, RR Dist. **Applicant/ Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -1 పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & Parcel of residential house Plot No. 114, extent 133.33 Sq. yards,(111.47 Sq.mts), in Sy.No. 21/AA/1, 20/AA/1, 19/AA1, 18/AA1, situated within the limits of Uyyalawada Village Nagarkurnool Municipality. **Boundedby: East:** Plot No.125, **West:** 25ft Road **North:** Plot No.113, **South:** Plot No.115.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Garlapati Nagaraju S/o G.Narayana, aged 45 years, Occ: Business, R/o H.No.69/1, Teachers Colony, Palem Village, Bijinepally Mandal, Nagarkurnool Dist. **Applicant/ Borrower,** Garlapati laxmi W/o Garlapati Nagaraju, aged 39 years, Occ: House hold, R/o H.No.69/1, Teachers Colony, Palem Village, Bijinepally Mandal, Nagarkurnool Dist., **Co- Applicant/ Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & Parcel of residential house Plot No. 23, extent 172.33 Sq. yards,(144.08 Sq.mts), Ward No.5, in Sy.no.260A/2, 260/AA, situated within the limits of Palem Village,Bijinepally Mandal, Nagar kurnool Dist. **Boundedby: East:** PlotNo.24, **West:** 33ft Road, **North:** 33ft Road, **South:** Plot No.22.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Puppala Sumalatha W/o P. Srinivas Goud, aged 41 years, Occ: Business, R/o Palem Village, Bijinepally Mandal, Nagarkurnool Dist. **Applicant/ Borrower,** P. Srinivas Goud S/o Yella Goud, aged 54 years, Occ: Business, R/o Palem Village, Bijinepally Mandal, Nagarkurnool Dist., **Co- Applicant/ Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & Parcel of residential house open plot an extent 136.66 Sq.yards, in Sy.No.21/E, 21/AA, 26/A2, 25/A, 25/AA2, 25/AA2, 26/AA1, 24/A, 27/AA, 25/A2, situated within the limits of Palem Village, Bijinepally Mandal, Nagarkurnool Dist. **Boundedby: East:** GP Road, **West:** Open place of Vishnumurthy, **North:** House of Maibu, **South:** House of Kanthamma.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Dasaraju Srinivasulu S/o Dasaraju Buchanna, Occ: Agriculture, R/o H.No.2-107/2, Bijinepally Village and Mandal, Nagarkurnool Dist., **Applicant/ Borrower** Dasaraju yashoda W/o dasaraju Srinivasulu, age: 47 years,R/o H.No.2-107/2, Bijinepally Village and Mandal, Nagarkurnool Dist., **Co- Applicant/ Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of Dismantled residential house No. 10-58/A, extent 169 Sq.yards, situated within the limits of Bijinepally Village and Mandal, Nagarkurnool Dist., **Boundedby: East:** Bondala Gadda, **West:** Road, **North:** Road, **South:** Plot of Shyam Sunder.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

మహాసభలను విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 28: జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏప్రిల్ 9న జరుగు భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభల కరపత్రాలను జిల్లా కార్యదర్శి శివశంకర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు వెంకటస్వామి, బాలపీరు, సిద్దేశ్, విజయ్, సత్యం, గాలన్న, శివకృష్ణ, రవి, బంగారయ్య పాల్గొన్నారు.

పనులు పరిశీలన

ఊర్కొండ, మార్చి 28: చెరువుల పూడిక తీత పనులను శుక్రవారం అదనపు డీఆర్డీవో రాజేశ్వరి పరిశీలించారు. మండలంలోని మాధారంలోని పెద్దచెరువులో పనికి ఆహారం పథకం కింద పూడికతీత పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె కూలీలతో మాట్లాడుతూ ఆడ, మగ కూలీలకు సమానంగా వేతనం చెల్లిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం గ్రామంలోని నర్సరీలను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీవో లక్ష్మణ్ నాయక్, ఏపీవో నర్సింహులు, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య పాల్గొన్నారు.

అలరించిన ఉగాది కవి సమ్మేళనం


కవులను సన్మానం చేస్తున్న నిర్వాహకులు

కొల్లాపూర్, మార్చి 28 : పట్టణంలో శుక్ర వారం రాణి ఇందిరా దేవి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉగాది పండుగ సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని వాటి యొక్క విలువలను విద్యార్థి దశ నుంచి నేర్పించి భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. అనంతరం కొల్లాపూర్ కవులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ఇమ్మానుయేల్, పాపల్ రావు, కవి పండితుడు మధు సూదన్‌శర్మ, డాక్టర్ శ్రీనయ్య, న్యాయవాది భాస్కర్ రెడ్డి, కవులు రామచంద్రరావు, వెంక టేశ్వరచారి, భాస్కర్ రావు, కృష్ణ, వేముల కోటయ్య, కృష్ణ ప్రసాద్, రాఘవేంద్ర, శ్రీదేవి, వరలక్ష్మి, రాణిశ్రీ, కురుమయ్య పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన శ్రీగిరి

- లక్షలాదిగా తరలివస్తున్న కన్నడీగులు


మహాదుర్గ అలంకరణలో దర్శనం

శ్రీశైలం, మార్చి 28: శ్రీశైల మహా క్షేత్రానికి ఉగాది ఉత్సవాల సందర్భంగా కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల యాత్రికులతోపాటు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కాలినడకన అధిక సంఖ్యలో భక్తులు చేరుకుంటుండటంతో క్షేత్ర పురవీధులు కిటకిటలాడుతున్నాయి. ఉగాది ఉత్సవాల్లో భాగంగా లింగ దర్శనం ఉండదని, కేవలం అలంకార దర్శనం మాత్రమే ఉంటుందని ఈవో తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జిల్లా రెవెన్యూ, దేవస్థాన అధికారులు అప్రమత్తమవుతున్నారు. అటవీ ప్రాంతం నుంచి కాలినడకతో వచ్చే వారికి వైద్య సేవలు అందించేందుకు దేవస్థానం దవాఖానలో పూర్తి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

వైభవంగా కొనసాగుతున్న పూజలు..

శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండోరోజు శుక్రవారం ఉదయం స్వామిఅమ్మవార్లు ప్రత్యేక పూజలు కొనసాగాయి. అనంతరం అమ్మవారికి విశేష కుంకుమా ర్చన, నవావరణార్చన, చండీహోమాలను నిర్వహించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

మహాదుర్గ.. పాహిమాం

శ్రీశైల భ్రమరాంబ అమ్మ వారు మహాదుర్గ అలంకరణలో భక్తులను కరుణించింది. వాహన పూజల అనంతరం స్వామి అమ్మవార్లును ఆలయ ప్రధాన రాజగోపురం ద్వారా గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు, నంది మండపం నుంచి బయలు దేరి వీరభద్రస్వామి వరకు గ్రామోత్సవం కనుల పండువగా సాగింది.

కారు బోల్తా : వ్యక్తి మృతి

బిజినేపల్లి, మార్చి 28: కారు అదుపు తప్పి బోల్తాపడి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలైన ఘటన మండలంలోని పాలెం సమీపంలో ఈద్గా వద్ద శుక్రవారం చోటుచేసుకున్నది. వివరాలిలా.. హైదరాబాద్‌లోని గన్‌బజార్‌కు చెందిన మీర్జా అస్లామ్‌బేగ్ (42) తన కుటుంబ సభ్యులతో కలిసి అత్తగారి ఊరైన నాగర్‌కర్నూల్‌కు రంజాన్‌కు వస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలో పాలెం ఈద్గా వద్ద కారు అదుపు తప్పి బోల్తాపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య షబానాబేగం, కుమారుడు సుభాన్‌బగ్, కూతురు అస్త్రాకణం గాయాలైనట్లు చెప్పారు. కాగా మృతదేహాన్ని 108అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ మార్చురీకి తరలించారు. ఈఘటనపై మృతుడి భార్య షబానాబేగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

వరి గడ్డి దగ్ధం..

పెద్దకొత్తపల్లి, మార్చి 28: మండలంలోని దేదినిపల్లిలో రైతు ఉశన్నకు చెందిన వరి గడ్డివాము శుక్రవారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు దగ్ధమైంది. వివరాలిలా.. బాధిత రైతు ఉశన్న పశువుల మేతకోసం గడ్డిని తన వ్యవసాయ పొలంలో నిల్వ చేశాడు. అయితే శుక్రవారం పశువులకు మేత వేద్దామని పొలం వద్దకు వెళ్లి చూడగా వరిగడ్డి వాము పూర్తిగా దగ్ధమైందని వాపోయారు. బాధితుడిని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని మాజీ జెడ్పీటీసీ మురళీధర్ కోరారు.

కేసీఆర్ పాలనలోనే తండాల అభివృద్ధి..

వెల్దండ, మార్చి 28: కేసీఆర్ పాలనలోనే గిరిజన తండాలు అన్ని విధాల అభివృద్ధి చెందాయని కుప్పగండ్ల మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు శేఖర్‌ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మర్రిగుంత తండాలో నిర్మిస్తున్న ముత్యాలమ్మ ఆలయ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. తనవంతుగా రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ పాలనలోనే గిరిజన తండాలకు తగిన గుర్తింపు లభించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో గిరిజనులను పట్టించుకునే నాథుడే లేడన్నారు. కార్యక్రమంలో చందులాల్, చందర్, గోపినాయక్, భోజ్యానాయక్, పంతు, రాంసింగ్, రవి, మణిపాల్, తావుర్యానాయక్ ఉన్నారు.

మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ

నాగర్‌కర్నూల్, మార్చి 28: జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగులకు ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి శుక్రవారం మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు. వారి వికలత్వాన్ని జయించేలా ఉండేందుకు కూచకుళ్ల ఫౌండేషన్ తరుపున సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా బిజినేపల్లి మండలం పాలెం సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అస్లాంబేగ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే దవాఖానలో పరామర్శించారు. ఎమ్మెల్యేతోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మాజీ కౌన్సిలర్లు శ్రీను, నిజాం, కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, సంతోశ్‌గౌడ్ ఉన్నారు.

ముస్లిం మహిళలకు దుస్తుల వితరణ

కొల్లాపూర్ రూరల్, మార్చి 28: పట్టణంలోని శ్రీవాణి విద్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మహిళలకు దుస్తులు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ అభిమాన సంఘం అధ్యక్షుడు రంగినేని జగదీశ్వరుడు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ పవిత్ర మాసంలో ఆఖరి శుక్రవారం పురస్కరించుకుని ముస్లిం మహిళలకునూతన వస్త్రాలు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జమీల్ అహ్మద్ ఖాన్, న్యాయవాది మధుసూదన్ రావు, వెంకటస్వామి, ఉన్నారు.

ప్రభుత్వం హామీని నెరవేర్చాలి..

కొల్లాపూర్ రూరల్, మార్చి 28: ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఐకేపీ, వీవోఏలకు రూ. 20వేల వేతనాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేసిందని సీఐటీయూ జిల్లా ఈశ్వర్ విమర్శించారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. ఐకేపీలకు పనిభారం పెరిగిందని, ఉద్యోగ భద్రత, తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ, లక్ష్మి, జగన్, ఈశ్వరమ్మ, ఆలివేల, బాలకృష్ణ, రాము, అర్జునయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిళ్ల వితరణ

తాడూరు, మార్చి 28: మండలంలోని ఇంద్రకల్‌లో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా క్లాస్‌మేట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ.. వేసవికాలం సందర్భంగా విద్యార్థులకు ఎప్పుడు తాగేనీరు అందుబాటులో ఉండాలనే సదుద్దేశంతోనే వారికి వాటర్ బాటిళ్లను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, నాగలక్ష్మీతోపాటు వెంకటదాస్, నిర్మల, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో వార్షికోత్సవం

తాడూరు, మార్చి 28: మండలంలోని మేడిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఆవరణలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. వార్షిక పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ముందుకెళ్లి పాఠశాలకు గుర్తింపు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించారు.

పిల్లల భద్రతే ప్రధాన లక్ష్యం..

తాడూరు, మార్చి 28: వేసవి సెలవుల్లో పిల్లల భద్రతే ప్రధాన లక్ష్యమని షీటీం ఇన్‌చార్జి విజయలక్ష్మి అన్నారు. మండల కేజీబీవీ పాఠశాలలో షీటీంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎవరైనా అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా అబ్బాయిలు మైనర్ బాలికలను వేధిస్తే పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. పాఠశాల ఇన్‌చార్జి మంజుల, షీటీం మెంబర్ వెంకటయ్య, రమేశ్, వెంకట్, భారతి, భరోసా షీటీం తదితరులు పాల్గొన్నారు.

అంతుచిక్కుని వ్యాధితో మేకలు మృతి

తిమ్మాజిపేట, మార్చి 28: మండలంలోని మరికల్‌లో శుక్రవారం మధ్యాహ్నం నుంచి కొందరు కాపరులకు చెందిన మేకలు మృత్యువాత పడుతున్నాయని స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కాపరుల మేకలు క్షణాల్లో చనిపోతున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన సిద్దోటం నర్సింహ్మకు చెందిన రెండు, శేఖర్‌కు ఐదు, వస్పరి మల్లయ్యకు చెందిన 11మేకలు మృతి చెందినట్లు వారు చెప్పారు. మాధ్యాహ్నం నుంచి రాత్రి వరకు 18 చనిపోయాయని, ఏలా చనిపోతున్నాయే తెలియడం లేదని తెలిపారు. వ్యాధి, లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయని అంతుపట్టడం లేదని బాధిత యజమానులు తెలిపారు.

వక్ఫ్ బిల్లు సవరణను వ్యతిరేకిస్తూ నిరసన

అచ్చంపేటరూరల్, మార్చి 28: ముస్లిం మైనార్టీల మనోభావాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లు సవరణను వ్యతిరేకిస్తూ శుక్రవారం ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రం వెంటనే బిల్లును తిరస్కరించాలని డిమాండ్ చేశారు. మజీద్ కమిటీ అధ్యక్షుడు సిద్దిక్, నాయకులు ఉస్మాన్, మన్సూర్ ఖాన్, ఉమర్ గుల్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ|| 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

CHANGE OF NAME
★I, MOHAMMED NASEERUDDIN (Old), S/o. Mohammed Khaja Minuddin, R/o. 2-47, Vattem Post, Bijinapally, Dist: Nagarkurnool, TS-509 203. Changed My Name as MOHAMMAD NASEERODDIN.
NT-330925

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి, మార్చి 28: బ్యాంకులు ఇస్తున్న రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని, క్రమం తప్పకుండా తిరిగి చెల్లించాలని పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పీఏసీఎస్ కార్యాలయంలో జనమహాసభను నిర్వహించారు. జనమహ సభలో ఏప్రిల్ 2025నుంచి అక్టోబర్ 2025 వరకు అర్ధవార్షిక అంచనా బడ్జెట్‌ను ఆమోదించారు. దీర్ఘకాలిక రుణాలు మం జూరైనా 24మంది రైతులకు రూ.2కోట్ల చెక్కులను చైర్మన్‌తో, డైరెక్టర్లు అందజేశారు. డైరెక్టర్లు రామునాయక్, పుల్లారెడ్డి, వెంకటయ్య, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసారావు, సలీమాబేగం, సైదమ్మ, సీఈవో వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి..

ఉప్పునుంతల, మార్చి 28: సహకార సంఘం పాలక మండలి సభ్యులు, రైతుల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం దినదిన అభివృద్ధి చెందుతూ ఉమ్మడి జిల్లాలోనే ప్రత్యేకమైన స్థానం పొందిందని సింగిల్‌విండో చైర్మన్ భూపాల్‌రావు అన్నారు. శుక్రవారం చైర్మన్ అధ్యక్షతన మహజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 27-9-2024 నుంచి 27-3-05 వరకు సంఘం యొక్క లావాదేవీలను ఆమోదించారు. కార్యక్రమంలో సీఈవో రవీందర్‌రావు, డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, సాయిబాబు, శ్రీనివాసులు, లింగమయ్య, వెంకటమ్మ, వెంకటయ్య, సభ్యులు అనంతారెడ్డి, ఉన్నారు.

చారకొండలో..

చారకొండ, మార్చి 28: ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులు తీసుకున్న పాత రుణాలను సకాలంలో చెల్లించి కొత్త రుణాలను పొందాలని సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పీఏసీఎస్‌లో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పాత బకాయి చెల్లించి సంఘం బలోపేతానికి కృషి చేయాలని, సొసైటీలో మొత్తం 4,542 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. ఏప్రిల్ మొదటి వారం నుంచి సభ్యత్వ నమోదుకు తీర్మానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్లు కొండయ్యగౌడ్, జగన్మోహన్, నిర్మల్ రావు, పర్వతాలు, సీఈవో వెంకటయ్య పాల్గొన్నారు.

ఆధునిక పరికరాలతో అన్వేషణ

నాగర్‌కర్నూల్, మార్చి 28 : సొరంగంలో చిక్కుకున్న వారికి గుర్తించేందుకు అత్యాధునిక పరికరాలతో అన్వేషణ కొనసాగుతున్నది. ఇందులో భాగంగా శుక్రవారం ప్రత్యేకాధికారి శివశంకర్ పర్యవేక్షణలో సహాయక బృందాలు రెట్టింపు వేగంతో పనిచేస్తున్నాయి. రెస్క్యూటీమ్ బృందాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు భారీ కేడింగ్ చేసినట్లు, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు టెలిటెల్, బాక్స్ క్రిప్ స్ట్రక్చర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నట్లు ప్రత్యేకాధికారి శివశంకర్ వెల్లడించారు. అదేవిధంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు, అడ్డంకిగా ఉన్న స్టీల్‌ను తొలగిస్తూ ఎప్పటికప్పుడు డీవాటరింగ్ చేపట్టినట్లు వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో పెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ టీబీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్ ద్వారా కట్ చేస్తూ వాటి భాగాలను లోకో ట్రైన్‌ద్వారా బయటకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. సమీక్షలో నాగర్‌కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఆర్మీ అధికారులు వికాస్‌సింగ్, విజయ్‌కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి కిరణ్‌కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతిచంద్ర, జీఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, హైడ్రా అధికారి యజ్ఞ నారాయణ, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ప్రత్యేకాధికారి శివశంకర్